ప్రతిస్పందన :

# 'ఆ పాపం ఎవ్వరిది ?'

రావిశాస్త్రి

పులులు పులుల్ని చంపవు, సింహాల్ని సింహాలు చంపవు. అలాగే, కుక్కలు కుక్కల్నీ, పందులు పందుల్నీ చంపవు. కాని, చేపలు చేపల్ని తింటాయిట, పాముల్ని పాములు లాగే. అది విన్న మాటే గాని, నేను చూసిన సంగతి మాత్రం కాదు. అయితే, ఈదే చేపల్నీ, ఎగిరే పక్షుల్నీ, పాకే పురుగుల్నీ, నడిచే (కొన్ని) జంతువుల్ని తినే మానవులు కొందరు మాత్రం మనిషి మాంసం మటన్ బిరియానీ కింద ఒండుకు తినేస్తారు. శాస్త్రోక్తంగా శాకాహారులుగా మిగిలిపోయినవారు కూడా ముక్కూ నోరూ మూసి మేకల్ని చంపి యజ్ఞసోమయాజులుగా దాన్ని భక్షించగలరు. అటువంటి వారందర్నీ మనం దుష్టులా, దుర్మార్గులా అనవలసి ఉంటుంది. అటు వంటి వారు అన్ని మానవ సంఘాల్లో ఉన్నట్టే రాజకీయ నాయకుల్లోనూ ఉంటారు.

---

గురయ్యే ప్రజల మనస్సులలో వాళ్ళ పట్ల ఎంత ఏహ్యభావం కలిగినా పట్టదు. ఈశాన్య భారత ప్రజలు యిప్పటికే భారత పాలకులను మనసారా ద్వేషిస్తున్నారు (పాలకులనే కాదు ఇండియన్ అనే మాటనే ద్వేషిస్తున్నారు). ఆ ద్వేషం దేశం నలుమూలలకూ పాకినా పాలకులకు అభ్యంతరం లేదు. వాళ్ళ రాజకీయార్థిక వ్యూహంలో ఐదుశాతం పెత్తందారీ వర్గాలకు, మరొక పదిశాతం ధనిక మధ్యతర గతికి తప్ప తక్కిన ప్రజలకు స్థానం లేదు. ఆ ప్రజల అవసరాలతో వాళ్ళ ఆర్థిక వ్యూహానికి నిమిత్తం లేదు. ఆ ప్రజల ఆమోదం వాళ్ళ రాజకీయ పెత్తనానికి అవ సరం కాదు.

ఆ ప్రజలు రాజకీయంగా అనైక్యంగా ఉన్నంతకాలమే ఇది సాగుతుంది. వివిధ రూపాలలో వివిధ ప్రాంతాలలో వివిధ కారణాల వల్ల దమనకాండకు గురవు తున్న వాళ్ళంతా ఒకటైననాడు గానీ ఈ అణచివేతకు జవాబు దొరకదు. ఆ ఐక్యత కోసం అన్వేషించడం ఇవాళ ఎప్పటికన్నా ఎక్కువ అవసరం.

27–2–92

రక్షకభటుల్లోనూ ఉంటారు. ఆ వర్గపు వారినే 'దోపిడి దొంగలు' అని మనం పిలుస్తాం.

ఆ రక్షకభటుల్లో కూడా కొన్ని వర్గాలూ, మరికొన్ని ముఠాలు ఉన్నాయి. ఒక ముఖ్యమైన వర్గం ఐ.పి.యస్ వర్గం. దాన్ని ఇండియన్ పోలీస్ సర్వీస్ అంటారు. అందులో ఉత్తములూ ఉదాత్తులూ లేకపోలేదు. కాని, అందులోనే మరొక ముఠా ఉంది. వారిని ఇండియన్ పీపుల్స్ పెర్సెక్యూటింగ్ సర్వీస్ లేదా, ఇందూ ప్రజా ప్రాణ భక్షణ సంఘం అని పిలవాలి. వారు అన్యాయాలు చేస్తారు, చేయిస్తారు. చేయించడానికి వారి వద్ద దళాలు ఉంటాయి. అన్యాయాలు ఎదిరించేవారినీ, వాటిని వెతికి వెలికి తీసి తూర్పారబెట్టేవారినీ వారు కాల్చి చంపగలరు, చంపి కాల్చగలరు, నానా విధాల హింసించి నరకయాతనలు పెట్టగలరు. వారే నరమాంస భక్షకులు, నరరూప ఖాకీ రాక్షసులు: క్షుధాక్షుభిత ప్రజల ప్రబల విరోధులు. నిన్న కాక మొన్న ప్రజా హితుడు డాక్టర్ కందాళ బాలగోపాల్ మీద హత్యాప్రయత్నం చేసింది వారేనని నిస్సంకోచంగా, నిర్భయంగా చెప్పవచ్చును.

---

అయితే రక్షకభటుల్లో ఒక కట్టు ఒట్టుగా ఉంది. వారిలో ఉదాత్తులు కూడా వారిలో నీచులపై దండెత్తరు; చూసీ చూడనట్టు ఊరుకుంటారు. నిన్న చీమ చిటుక్కున కుట్టి ఏడంతస్తుల మేడలోకి ఏ మూలకి పారిపోయినప్పటికీ దాన్ని చటుక్కున పట్టుకొని శిక్షించగలిగిన నైపుణ్యం గల రక్షకభటులు డాక్టర్ రామనాథాన్ని, నర్రా ప్రభాకరరెడ్డినీ పట్టపగలు పబ్లిగ్గా ఖూనీ చేసినవారిని ఏల పట్టుకోజాలరు ? ఇప్పుడు బాలగోపాల్‌గార్ని చంపబోయినవారి సంగతి కూడా అంతే అవుతుంది.

"ఆ అవ్వే మరణిస్తే ఆ పాపం ఎవ్వరిదని వెర్రిగాలి ప్రశ్నిస్తూ వెళ్ళిపోయింది" అని రాసేరు మహాకవి శ్రీశ్రీగారు. వెళ్ళిపోయిన వెర్రిగాలి ఎక్కడో అక్కడ గుర్రంలా నిలబడే నిద్రపోతుందని, నిద్ర లేచి పెనుతుఫానుగా మారి వచ్చి ఏ పాపం ఎవ్వరిదో చెప్పి తీరుతుందని - పాపం ! ఆ మహాకవికి కూడా ఆ వాక్యాలు రాసిన నాటికి తెలియదు.

1306